**CCE PF**
**CCE PR**

**ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003**

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE – 560 003**

**ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಮಾರ್ಚ್ / ಏಪ್ರಿಲ್, 2018**

**S.S.L.C. EXAMINATION, MARCH / APRIL, 2018**

# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ದಿನಾಂಕ : 23. 03. 2018 ] **ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

Date : 23. 03. 2018 ] **CODE No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh & Private Repeater)**

**[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125**

**[ Max. Marks : 125**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భాగ - ఎ<br>(గద్య, పద్య) | |
| | ఒక వాక్యములో జవాబులు రాయండి : | 16 × 1 = 16 |
| 1. | గంగా స్నానం ఎలాంటిది ? | |
| | *జవాబు :* | |
| | గంగాస్నానం పాపాలను పోగొట్టుతుంది. | |
| 2. | మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ? | |
| | *జవాబు :* | |
| | మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి అగరు చుక్కను పెట్టింది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 3. | కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ? | |
| | *జవాబు :* | |
| | కుంతీదేవి మహా పరాక్రమవంతులైన పుత్రులను కన్నది. | |
| 4. | వజ్రనాభుని సేనలు ఎక్కడ విడిది చేశాయి ? | |
| | *జవాబు :* | |
| | వజ్రనాభుని సేనలు నందనోద్యానవనంలో విడిది చేశాయి. | |
| 5. | శకుంతల పెంపుడు తండ్రి ఎవరు ? | |
| | *జవాబు :* | |
| | శకుంతల పెంపుడు తండ్రి కణ్వుడు. | |
| 6. | దుష్యంతుని భార్య పేరేమి ? | |
| | *జవాబు :* | |
| | దుష్యంతుని భార్య శకుంతల. | |
| 7. | కల్పనా చావ్లా ముద్దుపేరేమి ? | |
| | *జవాబు :* | |
| | కల్పనా చావ్లా ముద్దుపేరు మొంటు. | |
| 8. | ఇన్ఫోసిస్ అధినేత ఎవరు ? | |
| | *జవాబు :* | |
| | ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?<br><br>*జవాబు :*<br><br>యువకులు తీరని దాహానికి నిరంతర చైతన్యానికి, అభ్యుదయానికి ప్రతీకలు. | |
| 10. | సంస్కృతంలో సామెతను ఏమంటారు ?<br><br>*జవాబు :*<br><br>సంస్కృతంలో సామెతను సూక్తి అని, సుభాషితమని అంటారు. | |
| 11. | జ్ఞానపీఠ బహుమతిని అనేకమార్లు పొందిన ప్రధాన ద్రావిడ భాషా సాహిత్యం ఏది ?<br><br>*జవాబు :*<br><br>జ్ఞానపీఠ బహుమతిని అనేకమార్లు పొందిన ప్రధాన ద్రావిడ భాషా సాహిత్యం 'కన్నడ భాష'. | |
| 12. | త్రిజట కలలో సౌమిత్రి ఎలా కనిపించాడు ?<br><br>*జవాబు :*<br><br>త్రిజట కలలో సౌమిత్రి సేవకుడై వస్తున్నట్లు కనిపించాడు. | |
| 13. | పల్లెటూరి ప్రజలు దేనిమీద ఆధారపడియున్నారు ?<br><br>*జవాబు :*<br><br>పల్లెటూరి ప్రజలు వ్యవసాయము మీద ఆధారపడియున్నారు. | |
| 14. | వికటించిన మానవ నాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ?<br><br>*జవాబు :*<br><br>వికటించిన మానవ నాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు వద్ధులైన తల్లిదండ్రులు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 15. | పాండు కుమారులు ఎవరింట పెరిగారు ?<br>*జవాబు :*<br>పాండు కుమారులు ధృతరాష్ట్రుడు ఇంట పెరిగారు. | |
| 16. | సర్వ సద్గుణములలో శ్రేష్ఠమైనది ఏది ?<br>*జవాబు :*<br>సర్వ సద్గుణములలో శ్రేష్ఠమైనది మితవ్యయము. | |
| | ***మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :*** | 16 × 2 = 32 |
| 17. | కల్పనా చావ్లా తన చిన్నతనంలో ఏమని కలలు కనింది ?<br>*జవాబు :*<br>కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని, గగనగామియై గ్రహాంతర యానం చేసి గ్రహాల గుట్టు మట్లు రట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని పుట్టిబుద్ధెరిగిన నాటి నుండి కలలు కనింది. | |
| 18. | చిన్న వ్యాపారికి, వాణిజ్య వేత్తకు మధ్య తేడా ఎలాంటిది ?<br>*జవాబు :*<br>చిన్న వ్యాపారి తనకు జరుగబోయే నష్టాన్ని అంచనా వేసుకొని, అంతటితో ఆదుకాణాన్ని మూసివేస్తాడు. కాని వాణిజ్యవేత్త అయిన వ్యక్తి ఆ నష్టం ఎందుకు జరిగిందో, విశ్లేషించుకొని, కారణాలు తెలుసుకొని, అవి పునరావృతం కాకుండా మళ్ళీ వ్యాపారాన్ని కొనసాగిస్తాడు. | |
| 19. | ఏది సత్యదూరం కాదు ?<br>*జవాబు :*<br>ఒక ఉదాత్త కళపై అభిరుచి కలగడమనేది జన్మ సహజాతము. అది పూర్వజన్మ సంస్కారం వల్ల వస్తుందని సనాతనులు విశ్వసిస్తే, తల్లిదండ్రుల్లో రక్త నిష్ఠమైన గుణాల కారణంగా సాధ్యమవుతుందని ఆధునికులంటారు. పరిసర ప్రభావాల వల్ల అభిరుచి కలగడం, ఆ అభిరుచి అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందనడం సత్యదూరం కాదు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 20. | సామెతలను ఎన్ని విధాలుగా వర్గీకరింపవచ్చును ? అవి ఏవి ?<br>*జవాబు :*<br>సామెతలను రెండు విధాలుగ వర్గీకరింపవచ్చును. అవి<br>(1) జనప్రియ సామెతలు (2) గ్రంథస్థ సామెతలు. | |
| 21. | కంబార ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?<br>*జవాబు :*<br>కంబారగారు 1937 వ సంవత్సరం జనవరి 2 న జన్మించారు. వీరు బెళగావి జిల్లాలోని హుక్కేరి తాలూకాలోని 'ఘోడగెరి' అనే కుగ్రామంలో జన్మించారు. | |
| 22. | వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా వర్ధిల్లుతుంది ?<br>*జవాబు :*<br>వృద్ధ మాతాపితలున్న యిల్లు నిండు కుండలా, పాల వెల్లిలా వారిబోసి నవ్వుల ఆశీస్సులతో మూడు పూవులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. | |
| 23. | 'పంపా సరోవరం' అనే పేరు ఎలా వచ్చింది ?<br>*జవాబు :*<br>బ్రహ్మదేవుని పుత్రిక అయిన పంపాదేవి ప్రతిదినం ఈ కొలనులో స్నానం చేసి, తపస్సు చేసేదట. అందు చేతనే దీనికి 'పంపా సరోవరము'ని పేరు వచ్చింది. | |
| 24. | ఇరులకన్నా అందమెక్కడా కానరాదని కవి ఎందుకన్నాడు ?<br>*జవాబు :*<br>చీకట్లే కోకిలలు, తుమ్మెదలు, నెమళ్ళు, నల్ల కలువలు. కోకిలలు కూసినప్పుడే వసంత ఋతువు అవతరిస్తుంది. తుమ్మెదలు పాడినప్పుడే వసంతానికి అందం. నెమళ్ళు నాట్యం మాడినప్పుడే ఆషాఢ మాసం ఆరంభమవుతుంది. చీకట్ల కంటె అందం మరెక్కడా లేదు. చీకట్లే సుఖానికి హద్దులు. చీకట్లే లేకపోతే మనుషులే లేరు. మనుషులు లేక పోతే భూమే లేదు. అని కవి అన్నాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 25. | కర్ణుని మాటలువిని కుంతీదేవి ఏమని పలికింది ?<br><br>*జవాబు :*<br><br>నాయనా! కుమారు (లిద్దరు)లు ఒకరి నొకరు పొడుచుకొను చుండగా, కన్నతల్లి ఎలా చూచి భరించగలదు. ఇంత మంది తల్లుల గుండెల్లో యుద్ధం పేరుతో ఎన్నటికీ ఆరని మంటను ఎందుకు రగిలించు చున్నారు ? రారాజు నీ ప్రియ స్నేహితుడు. పాండువులా సొంత తమ్ముళ్ళు. నీవా ఎంతో దయామయుడవు. ఓ సూర్యనందనా! అందరి క్షేమాన్ని కోరి సంధి చేసుకోండి. అని పలికింది. | |
| 26. | రైతుకు అన్నదాత అనేపేరు ఎలా తగి ఉంది ?<br><br>*జవాబు :*<br><br>రైతు కృషితో ప్రాణులు జీవం పోసుకొంటాయి. లోకాలు జీవించడానికి రైతు కష్టమే కారణం. రైతు కేవలం అన్నదాత మాత్రమేకాదు. సాక్షాత్తు అన్నమే రైతు. | |
| 27. | ఎలాంటి చావును పొందాలని ఆవు అన్నది ?<br><br>*జవాబు :*<br><br>పుట్టాక చావుతప్పదు. వ్యర్థంగా ప్రాణం విడవడం కంటే, సజ్జనులకు కీర్తిని తెచ్చే, ఉపయోగం కలిగించే చావు మంచిదని ఆవుతన దూడలో పలికింది. | |
| 28. | మర్త్యులకు నిజమైన భూషణం ఏది ? ఎందుకు ?<br><br>*జవాబు :*<br><br>మానవులకు బంగారు భుజకీర్తులు, ముత్యాల దండలు, అలంకారాలు కావు. అలంకరించు కొన్న వెంట్రుకలు, మృదువైన పూల పరిమళ జల స్నానాలు, అలంకారాలు కావు. పవిత్రమైన వాక్కు (మాట) మానవునికి నిజమైన మంచి భూషణం. తక్కిన వన్నీ నశిస్తాయి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |
| 29. | ధన ధాన్య పుత్ర భాందవ జనలాభంబులు దేనితో సరికావు ?<br>*జవాబు :*<br>తాను సుఖంగా ఉంటూ, తన శత్రువులు చాలా కష్టాలు పడుతుండటం చూచి సంతోషించడం కంటె ధన, ధాన్యాదులు, పుత్రులు, బంధువులు ఎక్కువకాదు. | |
| 30. | రైతుకున్న వినోదాలను తెల్పండి ?<br>*జవాబు :*<br>రైతులకు ప్రత్యేకములైన కొన్ని వినోదములున్నవి. తోలు బొమ్మ లాటలు, వీధి నాటకములు. ఈ వినోదములలో ముఖ్యమైనవి. తీరిక దినాలలో రాత్రి యంతయు తోలు బొమ్మలాటలను చూచుచు ఆనందించుదురు. అట్లే పగటి పూట కథలు చెప్పించుకొని విని ఆనందింతురు. | |
| 31. | భారతీయ జ్ఞానపీఠ సంస్థను ఎవరు, ఎప్పుడు స్థాపించారు ?<br>*జవాబు :*<br>ఇది ప్రధాన భారతీయ భాషలలోని అత్యుత్తమ సాహిత్యానికి ఇచ్చే బహుమతి. ఈ బహుమతిని ప్రదానం చేసే సంస్థ 'భారతీయ జ్ఞానపీఠం'. ఈ సాహిత్య పీఠాన్ని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికా యాజమాన్యానికి చెందిన శ్రీమతి రమాజైన్, శ్రీ సాహు శాంతి ప్రసాద్ జైన్ దంపతులు 1944 వ సంవత్సరం కలకత్తాలో స్థాపించారు. | |
| 32. | రాయలు 'సంస్కృత కవి' అని అన్న అయ్యలరాజు రామభద్రునితో రాయలు ఏమన్నాడు ?<br>*జవాబు :*<br>రాయలు 'సంస్కృత కవి' అని అన్న అయ్యలరాజు రామభద్రునితో రాయలు ఇలా అన్నాడు. అదేమి రామభద్ర కవీ! నాది తెలుగు దేశము. నేను తెలుగు వల్లభుడను. దేశ భాషలందు తెలుగే లెస్సయను నానుడి ఎరుగరా అని పలికెను. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | ప్రకటించి చెప్పెద బాటించి వినుడు<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము గోన బుద్ధారెడ్డి రచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట రాక్షస స్త్రీలతో చెప్పు సందర్భములోనిది.<br>*వివరణ :* త్రిజట సీతాదేవి దుఃఖాన్ని చూడలేక ప్రక్కకు తొలగి ఒక చోట నిద్రించి కలగని లేచి రాక్షస స్త్రీలను చూచి నేనొక కలగన్నాను. మీకు చెబుతాను వినండి. అని చెప్పటం దీని భావం. | |
| 34. | బుద్ధిమంతులరె గోధనమునరసి తడయకరండు.<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము ఎఱ్ఱాప్రెగ్గడ రచించిన 'ఘోష యాత్ర' పాఠంలోనిది.<br>*సందర్భం :* ధృతరాష్ట్రుడు కర్ణ, శకుని, దుర్యోధనులతో చెప్పు సందర్భములోనిది.<br>*వివరణ :* ధృతరాష్ట్రుడు ద్వైత వనంలో పాండవులున్నారు. మీరు గోరక్షణ కోసం అక్కడికి వెళ్ళితే మీరు పాండవులకు కీడు చేస్తారని చెప్పగా శకుని ఇలా అన్నాడు. పాండవులు గొప్ప పరాక్రమవంతులు. మేము వారికి కీడు తలపెట్టము అని చెప్పగా విని ధృతరాష్ట్రుడు కాసేపు ఆలోచించి గోరక్షణ చేసి, వెంటనే బుద్ధిగా తిరిగి రండి. అని చెప్పటం దీని భావం. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 35. | 'శరీర మాద్యంఖలు ధర్మసాధనం'<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము శ్రీ పి.వి. చలపతిరావు రచించిన 'మితవ్యయం' పాఠంలోనిది.<br>*సందర్భం :* రచయిత శరీరము ఒక ముఖ్య సాధనమని పాఠకులకు తెలుపు సందర్భములోనిది.<br>*వివరణ :* కర్మమును, ధర్మమును ఆచరించుటకు శరీరము ముఖ్య సాధనము. శరీరమును పోషించునది ఆహారము. అని దీని భావం. | |
| 36. | ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యము డా. అంతటి నరసింహం రచించిన 'భువన విజయం' పాఠంలోనిది.<br>*సందర్భం :* అప్పాజీ రాయలుతో నాగమ నాయుని గురించి చెప్పు సందర్భంలోనిది.<br>*వివరణ :* అప్పాజీ రాయలుతో పాండ్యునకు సాయంగా పంపిన నాగమ నాయుని ఉదంతమే ఇంతకును తెలియలేదు. అని పలుకగా, అందులకు రాయలు అతని ప్రవర్తన మనుమానాస్పదమగునా అని అప్పాజీని అడిగెను. అందులకు అప్పాజీ ప్రభూ! ఏ పుట్టలో ఏ పామున్నదో యెరుగుట దుర్లభం కదా! అని చెప్పటం దీని భావం. | |
| 37. | ఎటుల వన్నియ దెచ్చెదొ నాకు పుత్రికా!<br>*జవాబు :*<br>*కవి పరిచయం :* పై వాక్యం పిల్లల మర్రి పినవీర భద్రుడు రచించిన 'మమకారం' పాఠంలోనిది.<br>*సందర్భం :* కణ్వుడు శకుంతలతో పలికిన సందర్భంలోనిది.<br>*వివరణ :* కణ్వుడు శకుంతలతో ఇక మీదట నామీద నీకున్న ప్రేమను అత్త వారింటిలోని పెద్దల మీద, ముని కన్యలపై నిలిపిన ప్రేమను అక్కడి బంధువుల స్త్రీలపైనను చూపుము. ఇక్కడి విషయాలు అక్కడ ప్రస్తావన చేయక నిత్యం నీ భర్త సేవలో మునిగి పోయి నాకు ఎలా కీర్తిని తెస్తావో కదా! అని చెప్పటం దీని భావం. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యామాపనం | అంకములు |
|---|---|---|
| 38. | జీవిత కాలమంతా తపస్సు చేసిన తపస్విని.<br>*జవాబు :*<br>కవి పరిచయం : 'కల్పనా చావ్లా' పాఠంలోనిది.<br>సందర్భం : కల్పనా చావ్లా తన మనసులో అనుకొన్న సందర్భంలోనిది.<br>వివరణ : ఆకాశంలోని తారలను తాకాలని కల్పనా చావ్లా తహతహలాడింది. గ్రహాంతర యానం చేయాలని ఆమె తపన. తన ఆశయ సాధనకె జీవిత కాలమంతా తపస్సు చేసిన తపస్విని అని దీని భావం.<br>**కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | $2 \times 3 = 6$ |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 39. | పింగళి సూరన<br>*జవాబు :*<br>కవి : పింగళి సూరన<br>కాలము : 16-17 వ శతాబ్దాల మధ్యకాలం<br>రచనలు : కళా పూర్ణోదయము, రాఘవ పాండవీయము, ప్రభావతీ ప్రద్యుమ్నము మొదలగునవి. శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకడని అంటారు. | |
| 40. | శ్రీ దేవులపల్లి రామానుజ రావు<br>*జవాబు :*<br>కవి : శ్రీ దేవులపల్లి రామానుజరావు<br>జననం : 26-8-1917 న వరంగల్లులో జన్మించారు<br>రచనలు : పచ్చతోరణం, నవ్యకవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలగునవి.<br>విశేషాలు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమికి కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 41. | ఆకాశంబును భూమియున్ ......................................... | |
| | ................................................................... | |
| | ................................................................... | |
| | ......................................... యనంతా భక్తచింతామణీ! | |
| | లేదా | |
| | ఆపదలందు ధైర్యగుణ ................................................ | |
| | ................................................................... | |
| | ................................................................... | |
| | ........................................ సిద్ధగుణంబులు సజ్జనాళికిన్. | |
| | *జవాబు :* | |
| | ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జ్వల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | |
| | లేదా | |
| | ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందుఁ దాల్మియున్<br>భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ, మాజి బా<br>హాపటు శక్తియున్, యశమునం దనురక్తియు విద్యయందు వాం<br>ఛాపరి వృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 42. | పద్య సారాంశమును రాయడం :<br><br>నూతుల దరులను, లోతగు<br>పాతటి కసవులను నెట్టి పచ్చిక యున్నన్<br>బ్రాతిపడి మేయబోకుము<br>మూతినిడకుముగ్ర సత్త్వములు గలనీటన్.<br><br>లేదా<br><br>చులకన జలరుహ తంతువు<br>చులకన తృణ కణము దూది చుల్కన సుమ్మీ<br>యిల నెగయు ధూళి చుల్కన<br>చులకన మఱి తల్లి లేని సుతుడు కుమారా!<br><br>*జవాబు :*<br><br>నూతులు దరుల్లోను, లోతైన చోట్ల, ఎంత లేత గడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయటానికి వెళ్ళవద్దు, అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళకు. అని ఆవు తన దూడకు చెప్పింది.<br><br>లేదా<br><br>తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగసిన దూళి ఎంతో తేలిక. అలాగే తల్లిలేని బిడ్డడన్నను చాలా తేలిక. అని ఆవు తన దూడకు చెప్పింది. | 1 × 4 = 4 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం : | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |

43. పాండవుల మీద కౌరవులకు ఈర్ష్య కలగడానికి కారణాలేవి ?

*లేదా*

'అదృష్టవంతుల కాపదలు సంపదలుగనే పరిణమించును గదా'-దీనిని వివరించండి ?

*జవాబు :*

పాండు కుమారులు మంచి తెలివి తేటలు గలవారు. సహజముగనే వినీతులు. పైగా తండ్రి యండ తప్పిన వారగుట చేతను, ఉన్నది పరగృహముగావునను, అణగి మణగి మెలగుచు, తాతగారికిని, పెద తండ్రిగారికిని, దక్కిన పెద్దలకును విధేయులై, చుట్టాలకు తలలోని నాల్కలై అందరి మన్ననలకు భాజనములైనారు.

దుర్యోధనాదుల కది యొప్పలేదు. వారు మహారాజు బిడ్డల మన్న దిమాకుగలవారు. అందువలన పెద్ద-పిన్న యంతరవులను అంతగా పాటించు వారుగారు. వారికి పాండవులు జ్ఞాతులు గదా! జ్ఞాతిత్వమే విరోధ హేతువై యుండగా పై పెచ్చు వారు తమ ఇంట, తమ కంటెను మిన్నగా మన్ననలందు చున్నారు. అది యెట్లు సహ్యమగును ? గతి మాలి మా పంచను బడియున్న యీ నిర్భాగ్యుల కింత మన్ననయా ? అన్న భావము కౌరవుల కేర్పడినది. దానికి తోడు చదువు సంధ్యలయందును, సాము గరిడీలయందును తమకంటె వారు మేలు చేయిగా, మెట్టుకు మెట్టెక్కి పోవుచుండుట మరింత ఈర్ష్యకు కారణమైనది.

*లేదా*

గంగలో బడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విష నాగములు భీముని కాటు వేసినవి. దుర్యోధనుడు పెట్టిన విషాన్నము తిన్న భీముడికి ఆ విషనాగముల కాటు వలన అతని ఉదరములోని విషము విఱిగి పోయినది. భీముడు

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | బంధములు డ్రెంపు కొన్నాడు, ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతి తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీము నెక్కువగా నాదరించి, సర్వ విషహరమును, బలకరమునునైన రస మొకటి యిచ్చి త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపినాడు. | |
| | భీముడు సుఖముగా ఇల్లు చేరుకొని జరిగిన కథయంతయు అన్నకు చెప్పినాడు. యుధిష్ఠిరుడీ సంగతి యెవరికిని తెలుపవలదన్నాడు. భీముడార్యక దత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు. దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునకీ విధముగా మహోపకారమైనది. అదృష్టవంతుల కాపదలును సంపదులు గానే పరిణమించును గదా! | |
| 44. | కృషీ వలుడు శ్రమించే విధం తెల్పండి ? | |
| | *లేదా* | |
| | కృషీవలున్ని కవి ప్రస్తుతించే రీతి ఎలాంటిది ? | |
| | *జవాబు :* | |
| | రైతు పొద్దు పొడవక ముందే నిద్రలేచి నేల తల్లిని సేవించు వేళ ప్రతి పువ్వులోను తన అనురాగం పొంగి పొర్లుతుంది. ప్రతి పండులో తన శక్తితో నిండుతుంది. అతని పెట్టు పోతలు లేని నాడు ఈ భూమండలానికి అన్నం నీళ్ళు లేవు. రైతు శ్రమించనిచో ఈ నేలపై మానవత్వం నశించి, భూమండల మంతా ముళ్ళ అడవిగా మారియుండేది. | |
| | ఎద్దులు నీడలో నిద్రించగా, నాగలిని పొదలో పెట్టి, గూళ్ళలోని కోయిలలు పాడుచుండ రైతు మండు టెండలో శ్రమిస్తాడు. ఏడా పెడా కొడ్తున్న గాలి వానలో సృష్టిమొత్తం చీకట్లలో దాగియుండగా, చిమ్మ చీకట్లు అలుముకొన్న ఆ వర్షా కాలపు నడిరేయి దెయ్యాల చెరువు కింది పొలంలో చేరి రైతు శ్రమిస్తాడు. జగత్తు కంతా సుఖ శాంతులను చేకూర్చి పెంపు చేసి తాను మాత్రం పస్తులుండెడి గృహస్థురైతు. | |
| | *లేదా* | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | కృషీ వలున్ని కవి ఈ విధంగా ప్రస్తుతించాడు. ఓ కర్షకా నీ కృషితో ప్రాణులు జీవం పోసుకొంటాయి. లోకాలు జీవించడానికి నీ కష్టమే కారణం. నీవు కేవలం అన్నదాతవేకాదు. సాక్షాత్తు అన్నమే నీవు. పొద్దు పొడవక ముందే నిద్రలేచి నేల తల్లిని సేవించువేళ ప్రతి పువ్వులోను నీ అనురాగం పొంగి పొర్లుతుంది. ప్రతి పండు నీ శక్తితో నిండుతుంది. ఎద్దులు తోలెడి వేళ ఈశ్వర స్వరూపుడివి. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మవు. పంట కుప్పలు వేయు వేళ మహా విష్ణువు అయిన నీవు ఒక్కడివే ఆత్రిమూర్తుల రూపాలను పొందావు. నీ పెట్టు పోతలు లేని నాడు ఈ భూమండలానికి అన్నం, నీళ్ళు లేవు. | |
| | జగత్తు కంతా సుఖ శాంతులను చేకూర్చి, పెంపు చేసి తాను మాత్రం పస్తులుండెడి గృహస్థు రైతు. పగలంతా పనిచేసి సూర్యుడు విశ్రాంతి తీసుకొనకుండా రాత్రి ముగియదు. కానీ ఓ కృషీవలా! నీ శ్రమలో రాత్రి పగలు అనే తేడా లేకుండా బ్రతుకు సఫలం అవుతుంది. ఓ రైతన్నా! కష్టజీవీ! హానికరమైన పల్లేరు ముళ్ళ పొదలను చివళ్ళ కంటా దున్నివేయి. పరిశీలించి మెరక పల్లాలను చదును చేసి పంటలు పండించి మాకు సంతోషాన్ని కలుగచేయి. అని కవి రైతుని ప్రస్తుతించాడు. | |
| 45. | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం :** (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| | మహాత్మా గాంధి 02. 10. 1869 సంవత్సరమున గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందరు గ్రామంలో కరంచంద్ పుతలీబాయి పుణ్య దంపతులకు జన్మించాడు. తల్లి శిక్షణ పొందిన గాంధీజి చిన్న తనంలోనే దైవభక్తి, వినయం, విధేయత గల సుగుణాలను అలవరచుకున్నాడు, ప్రాథమిక విద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | విద్యార్థిగా పేరు పొందాడు. ఇంగ్లాండ్‌కు వెళ్ళి లండన్‌లో బారిష్టరు పట్టా పొందాడు. స్వదేశానికి తిరిగి వచ్చి భారత జాతీయ కాంగ్రెస్‌కు నాయకత్వం వహించి అనేక సార్లు జైలుకు వెళ్ళి శిక్షను అనుభవించాడు. సత్యం, ధర్మం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకొని స్వాతంత్ర్య సమరంలో పాల్గొని సత్యాగ్రహం ద్వారా ఆంగ్లేయులతో పోరాడి రక్తపాతం లేకుండా భారతదేశానికి 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం తెచ్చాడు. భారతీయులందరిని ఏక తాటిపై నడిపించి 'జాతిపిత'గా కీర్తింపబడ్డారు. దేశ ప్రజలందరు గాంధీజీని 'బాపూజి' అని పిలుస్తారు. | |
| | *ప్రశ్నలు :* | |
| | అ) గాంధీజి చిన్న తనంలో ఏ సుగుణాలను అలవరచుకున్నాడు ? | |
| | ఆ) గాంధీజి ఏ మార్గాలను ఆయుధాలుగా చేసుకున్నాడు ? | |
| | ఇ) దేశప్రజలందరు గాంధీజీని ఏమని పిలుస్తారు ? | |
| | ఈ) గాంధీజి ఎక్కడ జన్మించాడు ? | |
| | *జవాబు :* | |
| | అ) గాంధీజి చిన్న తనంలోనే దైవభక్తి, వినయం, విధేయత గల సుగుణాలను అలవరచుకున్నాడు. | |
| | ఆ) సత్యం, ధర్మం, అహింసా మార్గాలను ఆయుధాలుగా చేసుకున్నాడు. | |
| | ఇ) దేశ ప్రజలందరు గాంధీజీని 'బాపూజి' అని పిలుస్తారు. | |
| | ఈ) గాంధీజి గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందరు గ్రామంలో జన్మించాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **భాగ - బి** | |
| | **(వ్యాకరణం, అలంకారం, చందస్సు)** | |
| | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | $10 \times 1 = 10$ |
| 46. | 'అనురక్తి' — ఈ పదానికి అర్థం | |
| | ***జవాబు :*** (సి) ప్రేమ | |
| 47. | కరి, హస్తి, ఇభము — అను పదములకు పర్యాయ పదం | |
| | ***జవాబు :*** (ఎ) ఏనుగు | |
| 48. | ఆకాశం, వస్త్రం — అను పదములకు నానార్థ మిచ్చు పదం | |
| | ***జవాబు :*** (బి) అంబరం | |
| 49. | 'యశము' — ఇది ఈ గణమునకు చెందును | |
| | ***జవాబు :*** (డి) న గణం | |
| 50. | ఇల్లాలు, గృహిణి, పత్ని, పతి — వీటిలో గుంపుకు చెందని పదం | |
| | ***జవాబు :*** (డి) పతి | |
| 51. | 'పరోపకారం' — ఇది ఈ సంధియగును | |
| | ***జవాబు :*** (ఎ) గుణ సంధి | |
| 52. | 'పుణ్యకాలం' — ఇది ఈ సమాసం | |
| | ***జవాబు :*** (సి) కర్మధారయ సమాసం | |
| 53. | 'ఉత్పలమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును | |
| | ***జవాబు :*** (బి) భ, ర, న, భ, భ, ర, వ | |
| 54. | కొరకున్, కై — ఇది ఈ విభక్తికి ప్రత్యయాలు | |
| | ***జవాబు :*** (సి) చతుర్థీ విభక్తి | |
| 55. | ఉన్నదాన్ని ఎక్కువ చేసి వర్ణించు అలంకారాన్ని ఇలా అంటారు | |
| | ***జవాబు :*** (బి) అతిశయోక్తి అలంకారం | |

<table>
<tr><th>ప్రశ్నల సంఖ్య</th><th>ప్రశ్నానుసార మౌల్యమాపనం</th><th>అంకములు</th></tr>
<tr><td></td><td>కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)</td><td>4 × 1 = 4</td></tr>
<tr><td>56.</td><td>ఐ, ఔ లు : వృద్ధులు :: య, వ, ర లు : ......................... .<br>జవాబు : యణ్ణులు</td><td></td></tr>
<tr><td>57.</td><td>మహాభారతం : పర్వములు :: రామాయణం : ......................... .<br>జవాబు : కాండలు</td><td></td></tr>
<tr><td>58.</td><td>విద్య : విద్దె :: గుణం : ......................... .<br>జవాబు : గొనం</td><td></td></tr>
<tr><td>59.</td><td>పవిత్రం × అపవిత్రం :: అర్థం × ......................... .<br>జవాబు : అనర్థం</td><td></td></tr>
<tr><td>60.</td><td>పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :<br>వనమునకేగి వందురిన వారని వారల మీరవశ్యముం<br>జవాబు :<br>
<table>
<tr><td>న</td><td>జ</td><td>భ</td><td>జ</td><td>జ</td><td>జ</td><td>ర</td></tr>
<tr><td>I I I</td><td>I U I</td><td>U I I</td><td>I U I</td><td>I U I</td><td>I U I</td><td>U I U</td></tr>
<tr><td>వనము</td><td>నకేగి</td><td>వందురి</td><td>న వార</td><td>ని వార</td><td>ల మీర</td><td>వశ్యముం</td></tr>
</table>
లక్షణములు :<br>
1) పై పాదమునందు 'న, జ, భ, జ, జ, జ, ర' అను గణములున్నవి.<br>
2) ప్రతి పాదమునందు 21 అక్షరములు గలవు.<br>
3) 1-11 వ అక్షరము యతి స్థానము.<br>
4) ప్రాస నియమము కలదు.<br>
5) పై పాదము 'చంపకమాల' వృత్తానికి చెందినది.</td><td>1 × 3 = 3</td></tr>
</table>

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| 61. | **అలంకారమును వివరించండి :**<br><br>తుంగ భద్రానది గంగానది వలె అందంగా ప్రవహిస్తున్నది.<br><br>*జవాబు :*<br><br>1) ఉపమేయం : తుంగభద్రానది<br>2) ఉపమానం : గంగానది<br>3) ఉపమావాచకం : వలె<br>4) సమాన ధర్మం : అందంగా ప్రవహిస్తున్నది<br><br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించుట వలన ఇది 'ఉపమాలంకారం'. | | 1 × 3 = 3 |
| | **భాగ - సి**<br>**(సామెత, లేఖ మరియు వ్యాసం)** | | |
| 62. | **సామెతలను వివరించడం :**<br><br>'కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా'<br><br>*లేదా*<br><br>'భక్తి కలుగు కూడు పట్టెడైనను చాలు'<br><br>*జవాబు :* | | 1 × 3 = 3 |
| | | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | | ఉదాహరణకు | 1 మార్కు |
| | | భాషాశైలికి | 1 మార్కు |
| | | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| 63. | **ఒకదానికి లేఖ రాయడం :** | | 1 × 5 = 5 |
| | మీ పాఠశాలలో జరుపుకున్న 'ఉపాధ్యాయ దినోత్సవం' గురించి వివరిస్తూ నీ మిత్రునికి లేఖ రాయండి. | | |
| | లేదా | | |
| | విద్యుత్ కోతను నివారించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి. | | |
| | ***జవాబు :*** | | |
| | | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | | విషయానికి | 2 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | చిరునామ | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |
| 64. | **ఒక వ్యాసమును రాయడం :** | | 1 × 5 = 5 |
| | * వాతావరణ కాలుష్యం - నివారణోపాయాలు | | |
| | * దూరదర్శిని - లాభ నష్టాలు | | |
| | * కుటీర పరిశ్రమలు | | |
| | ***జవాబు :*** | | |
| | | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |